## పోరాటయోధుడు.. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

• ఘనంగా పాపన్నగౌడ్ వర్ధంతి

ఎల్బీనగర్, ఏప్రిల్ 2: బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374 వర్ధంతిని బుధవారం సీపీఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం డాంగే భవన్‌లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఉడుతల మల్లేశ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆఫీస్ బేరర్ బొడ్డుపల్లి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దక్కన్ పీఠభూమిలో మొగలాయి పాలకులు ఆక్రమించుకున్న తెలంగాణ ప్రాంతాలను విముక్తి చేయడానికి, వారి అరాచకాలను తిప్పి కొట్టడానికి మొట్టమొదటగా సైన్యాన్ని ఏర్పాటు చేసిన బహుజన తిరుగుబాటు నాయకుడు సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు.

విరోచిత పోరాటపటిమతో ముందుకు సాగిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. రాజ్యాధికారం కోసం బహుజనులంతా చైతన్యవంతమై ముందుకు కదలాలని అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బి. అఖిల్, పి. మల్లేశ్, కే రవి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్ : పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీహెచ్‌పీఎస్ నాయకులు



హయత్‌నగర్ : సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

### సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి

హయత్‌నగర్ : సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు సామ రంగారెడ్డి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ నిజాం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, కార్పొరేటర్లు లచ్చిరెడ్డి, పవన్‌కుమార్, చింతల సురేందర్ యాదవ్, కొర్లపల్లి స్వామి, నాగిరెడ్డి, కృష్ణం రాజు, జంగారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే రాములోరి కల్యాణ తలంబ్రాలు

ఆర్కేపురం, ఏప్రిల్ 2 : శ్రీరామ భక్తులు రూ. 151 చెల్లిస్తే ఇంటి వద్దకే భద్రాచల రాములవారి కల్యాణ తలబ్రాలు పంపించనున్నామని టీజీ ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. ఇందుకు సంబందించిన పోస్టర్‌ను బుధవారం ఆర్కేపురం ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆవిష్కరించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మణాచార్యులు, దేవాలయ పూర్వచైర్మన్ జగిని రమేశ్‌గుప్తా, రమేశ్ నేత, చంద్రశేఖర్, ఆర్టీసీ సిబ్బంది బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు



పహాడిషరీఫ్, ఏప్రిల్ 2: రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పటోళ్ల కార్తిక్‌రెడ్డిని బుధవారం జల్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సయ్యద్ అజ్జు తన బృందంతో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పటోళ్ల కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ.. నియమనిష్టలతో ఉపవాస దీక్షలు కొనసాగించిన ముస్లింలకు అల్లా కృప ఉండాలని ఆకాంక్షిచారు. పార్టీ అభివృద్ధికి ప్రజల పక్షాన ఎప్పుడు నిలబడాలని కార్తిక్‌రెడ్డి సూచించారని అజ్జు తెలిపారు.

## దరఖాస్తులు ఆహ్వానం

జవహర్‌నగర్, ఏప్రిల్ 2: రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్.వసంత బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మీసేవలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సంబంధిత డాక్యుమెంట్స్‌ను కార్పొరేషన్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈనెల 14 వరకు దరఖాస్తు చేసుకునేందుకు సమయం ఉందని తెలిపారు.

## దిగజారుడు రాజకీయాలు సిగ్గుచేటు

• వనస్థలిపురం కార్పొరేటర్‌పై బీఆర్ఎస్ నాయకుల ధ్వజం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, రవికుమార్ తదితరులు

వనస్థలిపురం, ఏప్రిల్ 2 : పూర్తయిన పనులను ప్రారంభించకుండా కార్పొరేటర్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే పీఏ కార్పొరేటర్‌కు ఫోన్ చేసి పనులను ప్రారంభిద్దామని చెప్పినా కార్పొరేటర్ మేయర్, ఇన్‌చార్జి మంత్రితో ప్రారంభిస్తామని తెలిపారని అన్నారు. ఎమ్మెల్యే పనులను ప్రారంభించవద్దన్న కుట్రతో మంత్రిని అడ్డుపెట్టుకుని డ్రామాలు ఆడుతున్నాడని మండిపడ్డారు. అభివృద్ధికి చిరునామా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అని ఎల్బీనగర్‌లో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. కార్పొరేటర్ ఇంటి ముందు పార్కు, సీనియర్ సిటిజన్ భవనం, కమ్యూనిటీ హాల్, రహదారులన్నీ ఎమ్మెల్యే చేయించనవనే విషయం మరిచారా? అని ప్రశ్నించారు. దిక్కుమాలిన రాజకీయాలు పక్కనబెట్టి అభివృద్ధికోసం పనిచేయాలని హితవు పలికారు. స్వార్థం కోసం కాంగ్రెస్‌లో చేరి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. తీరు మారకుంటే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మిట్టా రామ్మోహన్, కుంచాల రాంబాబు, కామళ్ల రవికుమార్, యంజాల రాజేశ్, ఓం ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీ భూములు అమ్మే ప్రతిపాదనను విరమించుకోవాలి

బడంగ్‌పేట్, ఏప్రిల్ 2: ప్రకృతిని పరిరక్షించడమే నిజమైన అభివృద్ధి అని అక్షిత ఫౌండేషన్ చైర్మన్ పీ. సన్నీ అన్నారు. హైదారాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లోని 400 ఎకరాలలో ఉన్న అటవీ ప్రాంతాన్ని వేలం వేసే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని బుధవారం ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మవద్దని విద్యార్థులు ఆందోళన చేస్తుంటే అరెస్టు చేయడం దారుణమన్నారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలన్నారు. అభివృద్ధి కోసం అడవులను నాశనం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వృక్ష సంపద నాశనమైతే భవిష్యత్ తరాల మనుగడకే ప్రమాదం అన్నారు. అభివృద్ధి పేరుతో ఊహించని స్థాయిలో వృక్షాలను నరికివేయడం హేయమైన చర్య అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడితే ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందన్నారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై దాడులు చేయడం దుర్మార్గమన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జీవరాశులను నాశనం చేసే కుట్రలను నిలిపివేయాలన్నారు. పభుత్వ ధమన కాండపై ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

## గర్భిణులు తగిన జాగ్రత్తలు పాటించాలి




సెమినార్‌లో మాట్లాడుతున్న డాక్టర్ విజయసారధి

ఆర్కేపురం, ఏప్రిల్ 2 : గర్భిణులు తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా శిశువులు సంపూర్ణ ఆరోగ్యంతో జన్మిస్తారని హైటెక్‌సిటీ యశోదా హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్, న్యూరోసర్జన్ డాక్టర్ ఎం. విజయసారథి అన్నారు. ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా బుధవారం 'ఆటిజం.. పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర, ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై బుధవారం కొత్తపేటలోని మానస ఆరోగ్య వైకల్యాల అధ్యయన సంస్థలో సెమినార్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ విజయసారథి పాల్గొని మాట్లాడుతూ.. రామకృష్ణ మిషన్ వారు కాబోయే తల్లుల కోసం నిర్వహిస్తున్న ఆర్యజనని కార్యక్రమం అభినందనీయమన్నారు. ఆటిజం ఉన్న పిల్లలను దివ్యాంగులుగా కాకుండా ప్రత్యేక అవసరాలు, ప్రత్యేక ప్రతిభ గల పిల్లలుగా చూడాలన్నారు. సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి. పావని కిరణ్మయి మాట్లాడుతూ.. పిల్లల పెరుగుదలలో తేడా ఉన్నట్లయితే వైద్యులను సంప్రదించాలన్నారు. సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింట్స్‌అండ్ డయాగ్నోస్టిక్స్ శాస్త్రవేత్త డాక్టర్ నీరజ, మరో శాస్త్రవేత్త డాక్టర్ అంజనాకర్ మాట్లాడారు. అవగాహన కోసం పలు వీడియోలు ప్రదర్శించారు. ఆటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. దివ్యాంగజన పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మానస సైకాలజీ డిపార్ట్‌మెంట్ హెడ్ జకియా మస్రూర్, మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాలు అధ్యయన సంస్థ ఉపాధ్యాయులు, దివ్యాంగజన పిల్లల తల్లిదండ్రులు, థెరపిస్టులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు



కందుకూరులో పరీక్ష రాసి బయటకు వస్తున్న పదో తరగతి విద్యార్థులు

కందుకూరు, ఏప్రిల్ 2 : పదో తరగతి పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలతోపాటు పలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాశారు. గతనెల 21న ప్రారంభమైన పరీక్షలు పూర్తయ్యాయి. మొత్తం 778 మంది విద్యార్థులకుగాను మొత్తం 4 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షలు పూర్తవడంతో విద్యార్థులు పరీక్షా కేంద్రాల నుంచి కేరింతలు కొడుతూ సంతోషంగా ఇండ్లకు బయల్దేరారు.

## పదవీ విరమణ పొందిన అధికారులకు సన్మానం



ఎల్బీనగర్, ఏప్రిల్ 2: జీహెచ్‌ఎంసీలో పదవీ విరమణ పొందిన సహాయ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పన్ను ఇన్‌స్పెక్టర్ నర్సింగ్‌రావు దంపతులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్, హయత్‌నగర్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య, సరూర్‌నగర్ ఉప కమిషనర్ సుజాత, జోనల్ జాయింట్ కమిషనర్ కృష్ణకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొని పదవీ విరమణ పొందిన శ్రీనివాస్, నర్సింగరావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE III ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR**

**O.S. No. 34 of 2025**

BETWEEN
Ravani Devji Patel and Others ...Plaintiffs
AND
Pamula Mallesh and others ...Defendants
To
D-3 All Concerned, Telangana

Please take notice that the above named plaintiffs have filed the above suit against Defendants herein to declare them as sole legal heirs/surviving legal representatives/ successors of LATE.RAVANI VALJI DHANJI in respect of the below mentioned schedule of property who died intestate on 18-07-2003 and if anybody have any objections to whom so ever it may concern and the above said suit is posted on 01-05-2025 at 10:30 A.M for Appearance and answers if any. Therefore, I hereby requested you to appear in the above said suit proceedings in O.S. No.34 of 2025 either in person or through an Advocate on 01-05-2025 at 10:30A.M., before the above Hon'ble Court, otherwise the matter will be decided in your absence as per law.

**SCHEDULE OF PROPERTY**

Immovable property bearing Plot No.1/Part, admeasuring 301 Sq. yards or 251.66 Sq. Mtrs., out of 3164 Sq. yards, in Sy. No.32, situated at Lingojiguda village, Saroornagar Mandal, Ranga Reddy District and bounded by; North: Plot No.1 (Part), South: 100 Wide Road from Hyd. To Nagarjuna Sagar, East: Plot No.2 (Part), West: 20 Wide Road

//By Order of the Hon'ble Court//

**Sd/- P.R.B.CHARY & V.LINGASWAMY,**
ADVOCATES
R/o: Plot No.37, Road No.8,
Mythripuram Colony, Karmanghat,
Ranga Reddy District-500079.
Cell No.9848389497
Counsel for the plaintiffs

## బిల్లుకు మద్దతుగా ఢిల్లీకి తరలిన బీసీ నాయకులు



ఢిల్లీలో కందుకూరు మండల బీసీ నాయకులు

కందుకూరు, ఏప్రిల్ 2 : తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన 42శాతం బీసీ రిజర్వేషన్లను పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరుతూ చలో ఢిల్లీ కార్యక్రమానికి మండలం లోని బీసీ నాయకులు వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ప్రతిష్ఠాత్మమైన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిందని, పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని కోరారు. కార్యక్రమంలో ఇంద్రకంటి రవీందర్‌గౌడ్, నరహరి, రవీందర్, సాటు మైసయ్య,శ్రీశైలం,సాయి, సిద్ధుగౌడ్, మహేందర్, భిక్షపతి, బుచ్చయ్య, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బడంగ్‌పేట్, ఏప్రిల్ 2: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మహేశ్వరం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామానికి చెందిన శంకర్(60) బైక్‌పై వెళ్తుండగా కల్వకోల్ గేట్ వద్ద స్విఫ్ట్ కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సీఐ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## జైత్వారం రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోండి..



కందుకూరు, ఏప్రిల్ 2 : మండలంలోని జైత్వారం గ్రామ రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు బుధవారం ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, తాసీల్దార్ గోపాల్‌కు ఫిర్యాదు చేశారు. డీలర్ విజయప్రభాకర్ తూకంలో అవకతవకలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. 12 కిలోల బియ్యం తీసుకు వెళ్తే అందులో కిలో బియ్యం తక్కువ వస్తున్నాయని తెలిపారు. డీలర్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు గతంలో మాజీ సర్పంచ్ ఎర్రబైరు లక్ష్మీపుల్లారెడ్డి ఫిర్యాదు చేసినట్లు గుర్తు చేశారు. ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల ఇదే తంతు కొనసాగుతుందని, అక్రమాలకు పాల్పడుతున్న డీలర్‌ను తొలగించాలని కోరారు. అధికారులకు ఫిర్యాదు చేసిన వారిలో ఓర్సు వెంకటేశ్, మాజీ సర్పంచ్ మహేందర్, కుమ్మరి నరసింహ, చల్లా జైపాల్‌రెడ్డి, నవీన్‌పాండు, అంజయ్య, కార్తిక్, రేవంత్, విజయేందర్‌రెడ్డి, చంద్రారెడ్డి ఉన్నారు. అంతకుముందు రేషన్‌షాప్ ఎదుట ఆందోళన నిర్వహించారు.

## గృహిణి అదృశ్యం

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 2 : గృహిణి అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సైదులు కథనం ప్రకారం.. జేజేనగర్‌లో నివాసం ఉంటున్న అన్నబోయిన సుధాకర్, రేణుక(38) భార్యాభర్తలు. భార్యాభర్తలు గొడవ పడ్డారు. దాంతో భార్య మనస్తాపం చెంది ఈనెల 1న ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు.

## వ్యవసాయ మార్కెట్ ఆదాయం రూ.15.22 కోట్లు

• హైదరాబాద్ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి, ఉప సంచాలకులు ఎం. దామోదర్



మలక్‌పేటలోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్



మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి దామోదర్

మలక్‌పేట, ఏప్రిల్ 2: ప్రభుత్వం (మార్కెటింగ్ శాఖ) 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు రూ. 15 కోట్ల ఆదాయం సమకూరినట్లు మలక్‌పేటలోని హైదరాబాద్ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి, ఉప సంచాలకులు ఎం. దామోదర్ తెలిపారు. ఇందుకు సంబంధించి బుధవారం ఆయన వివరాలు వెల్లడించారు. గతేడాది కంటే ఈసారి రూ. 3 కోట్లు అధికంగా టార్గెట్ పెట్టినప్పటికీ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ.15 కోట్ల 22 లక్షల రూపాయలు ఫీజు రూపేనా మార్కెట్‌కు ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. ఓ వైపు రైతులు నష్టపోకుండా వారికి గిట్టుబాటు ధర కల్పిస్తూనే ఆదాయాన్ని సైతం సమకూర్చినట్లు తెలిపారు. ప్రభుత్వం పెట్టిన టార్గెట్‌ను మించి ఆదాయాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కింద నాలుగు మార్కెట్లు మలక్‌పేట వ్యవసాయ మార్కెట్ (గంజ్), మాదన్నపేట కూరగాయల మార్కెట్, ఉస్మాన్‌గంజ్, మిరాలంమండి మార్కెట్లు ఉండగా, అధిక శాతం మార్కెట్‌కు ఆదాయం మలక్‌పేట వ్యవసాయ మార్కెట్లో జరిగే ఉల్లిగడ్డ, మిర్చి క్రయవిక్రయాల ద్వారానే సమకూరుతుందని చెప్పారు. గతేడాది క్వింటాల్ మిర్చి ధర రూ. 22 వేలు పలకగా ఈ ఏడాది రూ.11 వేలు మాత్రమే ధర పలికిందని, దాంతో మిర్చిపై కొంత ఆదాయం తగ్గినప్పటికీ, ఉల్లిగడ్డకు రేటు ఎక్కువగా ఉండటం, ఉల్లి దిగుమతులు పెరగడంతో ఆదాయం పెరిగిందని ఆయన వివరించారు. టార్గెట్‌ను పూర్తి చేయడంలో మార్కెట్ గ్రేడ్ వన్ కార్యదర్శి చిలక నరసింహారెడ్డి, మార్కెట్ అధికారులు, సిబ్బంది విశేష కృషి చేశారని పేర్కొన్నారు.

**PUBLIC NOTICE**

Dated:02/04/2025

The General Public are hereby informed that my client Sri Jilkapally Srinivas Reddy @ J.Srinivas Reddy, S/o. Late J.Narsimha Reddy, Aged about 50 years, Occ: Business, R/o. H.No. 2-1-11/1, Mamatha Nagar, Nagole, Hyderabad (Aadhar No. 9006 4942 2298) was in the custody of all the original documents relating to his Land bearing Plot No. 41 EASTERN PART, admeasuring 152 Sq.yards or 127.07 Sq.mtrs. in Sy.No. 14, situated at Block No. 1, Mamatha Nagar Colony, under G.H.M.C., L.B.Nagar Circle, Uppal Mandal, Medchal-Malkajgiri District, with the boundaries NORTH: 25' wide Road, SOUTH: Plot No. 40, EAST: 25' wide Road, WEST: Plot No. 41 Western Part and holding all the original documents, but the Link Registered Sale Deed bearing document No. 7407/2000, Dated 17-08-2000 (which stands on the name of his Vendor Smt. K.Mettamma, W/o. K.Ramulu) (containing Plastic Bag) has been lost/misplaced by my client near Xerox Shop at Nagole Village, within the limits of P.S. Nagole while he has to get Xerox Copy of the said document on 31-03-2025 and to that effect my client also taking necessary legal steps to that effect.

If any person or person(s) who came across the custody of the said Link Document i.e., Registered Sale Deed bearing document No. 7407/2000, Dated 17-08-2000 (which stands on the name of his Vendor Smt. K.Mettamma, W/o. K.Ramulu) pertains to the his house Plot pleased to hand-over to the undersigned or to my client.

**Sd/- (B.LAXMIKANTHA RAO), Advocate**
# H.No.3-45/A, Flat No. 303,
Krishna Kunjam Apartments,
Hanuman Nagar, Chaitanyapuri,
DSNR, Hyderabad, **Ph: 9441818189.**

## రౌడీ షీటర్లకు ఏసీపీ కౌన్సిలింగ్



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి

పహాడిషరీఫ్, ఏప్రిల్ 2: శాంతిభద్రతలకు విఘుతాం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మహేశ్వరం డివిజన్ ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఏసీపీ బాలాపూర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీట్ కలిగిన ప్రతి ఒక్కరిపై పోలీసులు డేగ కన్నుతో నిఘా పెట్టినట్లు తెలిపారు. ఎక్కడైనా సామాన్యులకు ఇబ్బంది కలిగించినట్లు ఫిర్యాదు అందితే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని ఏసీపీ హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘూతం కలిగించినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. నేర నివారణకు పోలీసులతో సహకరించాలని సూచించారు.

## పంచాయతీ కార్మికుల ధర్నా

శామీర్ పేట్, ఏప్రిల్ 2 : గ్రామ పరిశుభ్రతకు ఎండనక, వాననక శ్రమిస్తున్న తమకు జీతాలు ఇవ్వకపోతే తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని సీపీఎం నాయకుడు వై.ఎల్లయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండలంలోని లాల్‌గడి మలక్‌పేట్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ సిబ్బందికి 4నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని పంచాయతీ కార్యాలయం బుధవారం ధర్నా చేశారు. కార్యక్రమంలో సుధాకర్, ఆరోగ్యం, రాజు, మహేశ్, హరికృష్ణ, శంకర్, సాయమ్మ, కమలమ్మ, లావణ్య, రాములమ్మ, దేవమ్మ, ప్రమీళ, జయమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

## 'బీవీఆర్ఐటీ'లో సాంకేతిక సాంస్కృతిక ఉత్సవం

దుండిగల్, ఏప్రిల్ 2: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లి, రాజీవ్ గాంధీనగర్ సమీపంలోని బీవీఆర్ ఐటీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం సినర్జియా-2025 పేరిట సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవం ఘనంగా జరిగింది. వేడుకల్లో దేశవ్యాప్తంగా ఉన్న పలు మహిళా ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వేడుకకు వి ఎనేబుల్, వీ హబ్ డైరెక్టర్ విజయ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. మహిళా విద్యార్థులు ప్రతి సమస్యను ఒక అవకాశంగా తీసుకుని దానికి పరిష్కారాలు కనుగొనేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు సాంకేతికతను నేర్చుకుని తమకు తాము అభివృద్ధి చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీఎన్ సునీత, సినర్జియా-2025 కన్వీనర్ డాక్టర్ మాలతి మాట్లాడారు.

## అట్టహాసంగా రేస్ ఉమెన్స్ కళాశాల వార్షికోత్సవం



నృత్యం చేస్తున్న కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు

వనస్థలిపురం, ఏప్రిల్ 2: హస్తినాపురంలోని రేస్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం బుధవారం అట్టహాసంగా జరిగింది. కళాశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులు,అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రేస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జీఎస్ గిరిధర్ హాజరై మాట్లాడారు. డిగ్రీ పూర్తయిన తర్వాత ఉన్నత విద్యకు వెళ్లేవారికి, ఉపాధి కోసం వెళ్లేవారికి కొత్త సవాళ్లు ఎదురవుతాయన్నారు. జీవితంలో స్థిరపడేందుకు డిగ్రీ గట్టి పునాది అన్నారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరిణి గిరిధర ప్రిన్సిపాల్ నిహారిక, యాదగిరి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

వనస్థలిపురం, ఏప్రిల్ 2 : వనస్థలిపురం గురుద్వారా రోడ్డులోని సీతారామచంద్ర స్వామి 27వ బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని దేవస్థానం అధ్యక్షుడు తుమురుగోటి లక్ష్మారావు, ప్రధాన కార్యదర్శి చింతల రవికుమార్ కోరారు. బ్రహ్మోత్సవాల వివరాలను బుధవారం వారు వెల్లడించారు. గురువారం నుంచి ఈ నెల 8 వరకు బ్రహ్మోత్సవాలు జరుగు తాయన్నారు. ప్రతి రోజూ ఉదయం సుప్రభాతసేవ,నిత్యార్చన,బాలభోగం, తీర్థ ప్రసాద గోష్ఠి, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. 6న సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అదే రోజు సాయంత్రం స్వామి వారి గరుఢ వాహన సేవ, తిరువీధి ఉత్సవాలు, 8న ఉత్సవాల ముగింపు పూజా కార్యక్రమాలుంటాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కోశాధికారి పి.పద్మనాభరావు, పి.శ్రీధర్‌రావు, భవాని ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు శిఖం భూమిలో నిర్మాణాల తొలగింపు

**మేడ్చల్, ఏప్రిల్ 2:** చెరువు శిఖం భూమిని కబ్జా చేసి వెంచర్ కోసం నిర్మించి న ప్రహరీని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు బుధవారం తొలగించారు.గౌడవెల్లి రెవెన్యూకు సంబంధించిన భూమి మేడ్చల్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్, శిఖంలో ఉంది. గతంలో ఇరిగేషన్ అధికారులు సర్వే చేసి, హద్దులు పాతారు. ఆ హద్దులను ఓ వెంచర్ నిర్వాహకులు తొలగించి, మట్టితో పూడ్చివేస్తూ వచ్చారు. ఈ విషయంలో ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు జేసీబీతో ఎఫ్‌టీఎల్, శిఖం భూమిలోని నిర్మాణాలను తొలగించారు.



జేసీబీతో చెరువు శిఖంలో నిర్మాణాల తొలగింపు

## విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి సహకరించాలి



లేమూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభిస్తున్న కొండల్‌రెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 2: వేసవిలో విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి దాతలు సహకరించాలని మండలంలోని లేమూరు గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు కొండల్‌రెడ్డి కోరారు. బుధవారం ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ రూ. 35 వేలతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను ఢిల్లీ గణేశ్ ముదిరాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి కోరారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సంధ్యారాణి, ఫౌండేషన్ నాయకులు జైపాల్, కాశం శెట్టి, రఘు, ఢిల్లీ బాలకృష్ణ కొండారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీమతి వి.రేణుక, భర్త: వి.శ్రీనివాస్, నివాసం: ప్లాట్ నెం. 162, జెవిఆర్ శ్రీనిలయం, 3వ అంతస్తు, ఎజిఆర్ఎల్ కాలనీ, హస్తినాపురం, రంగారెడ్డిజిల్లా వారు రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ మండలం, మీర్‌పేట్, ప్రశాంతిహిల్స్, బ్లాక్-3 వద్ద గల సర్వే నెం. 41లో 311.0 చ.గజాల విస్తీర్ణం, నెం. 461 కలిగిన ఖాళీ ప్లాట్ యావత్తు గల నివాస ఆస్తిని అమ్మకం ప్రతిఫలంలో భాగంగా బయానాగా కొంత మొత్తాన్ని చెల్లించి అమ్మకం ఒప్పందం కుదుర్చుకొని స్వర్గీయ గుమ్మిడిదల వెంకట నరసింహారావు న్యాయవారసులు అయిన Ms దీపా ఉపాధ్రాస్టా, గుమ్మిడిదల ఉమాకాంత్ నవీన్, Ms నిర్మల కామేశ్వరి, నివాసం: వేద్‌విహార్ అపార్ట్‌మెంట్, తిరుమలగిరి, సికింద్రాబాద్ వారి నుండి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు. ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులకు పైన తెలిపిన ఆస్తిపై ఏదేని క్లెయిమ్ లేదా పై సదరు లావాదేవీకి ఏదేని అభ్యంతరం కలిగి ఉన్నచో ఈ నోటీస్ ప్రచురణ తేదీనుండి 15 రోజులలోగా వారి క్లెయిమ్‌కు మద్దతునిచ్చే అన్ని డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. నిర్ణీత సమయంలోగా ఎలాంటి క్లెయిమ్‌లు లేదా అభ్యంతరం అందనిచో నా క్లయింట్ పైన తెలిపిన ఆస్తిపై ఎలాంటి క్లెయిమ్ లేదని భావించి అమ్మకం లావాదేవీని పూర్తిచేయుటకు ముందుకు సాగుతారు.

**సం/- డా. ఎం. ప్రేమ్ కుమార్, అడ్వకేట్**
LIGH 358/C, B.K.గూడ, ఎస్.ఆర్. నగర్,
హైదరాబాద్ - 500 038, తెలంగాణ,
**మొబైల్ నెం. 9700013145.**